# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
13-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:26

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## మూగబోయిన స్వరం

### గాన కోకిల ఆశాభోంస్లే కన్నుమూత

ఏడు దశాబ్దాల పాటు సినీ సంగీత ఒడిలో

12 వేలకు పైగా పాటలు పాడిన సుప్రసిద్ధ గాయని

ప్రముఖుల సంతాపం

క్రైమ్ మిర్రర్, సినిమా డిస్క్ :

భారత చిత్ర పరిశ్రమకు మరో షాక్. 7 దశాబ్దాల పాటు తన గానంతో ఉర్రూతలూగించిన దిగ్గజ గాయని ఆశాభోంస్లే ఆదివారం మధ్యాహ్నం కన్నుమూశారు. తీవ్ర అనారోగ్యంతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండి ఆసుపత్రిలో చేరిన ఆమె పరిస్థితి విషమించడంతో మరణించారు. సినీ ప్రియులను తీవ్ర విషాదంలో ముంచారు.

3లో



## తెలంగాణలో కేకే కలవరం!

ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన కే. కేశవరావు

ఏ హోదాలో చేశారని సోషల్ మీడియాలో సెటైర్లు

సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ

ఆయన విడుదల చేయకుండా మరో సీనియర్ నేతకు అప్పగించడం ఏంటి?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

సాధారణంగా ఇంటర్ ఫలితాలను సంబంధిత శాఖ మంత్రి విడుదల చేస్తారు. లేకుంటే మరీ బాధ్యత తీసుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వచ్చి ఫలితాలను వెల్లడిస్తారు. లేకుంటే సంబంధిత బోర్డు అధికారులు బాధ్యత తీసుకొని ఈ బాధ్యతను నెరవేరుస్తారు.

## ప్రాణాలు తీస్తున్న సినిమా



### హెచ్ఐవీ అంశంతో తెరకెకిన 'రాజు వెడ్స్ రాంబాయి'

### కూతురు ప్రేమను అంతం చేసేందుకు కన్నతండ్రే

- హెచ్ఐవీ ఇంజక్షన్ ఇచ్చిన కథతో రూపొందిన సినిమా
- ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేయడంతో విజయం
- ప్రభుత్వం ఉత్తమ చిత్రంగా గుర్తించి గద్దర్ అవార్డు
- సమాజానికి ప్రమాదకరంగా పరిణమించిన వైనం
- ఇతరులకు హెచ్ఐవీ ఇంజక్షన్లు చేస్తున్న ఘటనలు



ఇటీవల 'రాజు వెడ్స్ రాంబాయి' అనే పేరుతో వచ్చిన సినిమా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. నిర్మాతకు డబ్బులు తెచ్చిపెట్టింది. ప్రభుత్వం నుంచి అవార్డులు కూడా అందుకుంది. కానీ, సమాజానికి మాత్రం తీవ్రమైన చేటు చేస్తోంది. ఆ సినిమా ప్రభావంతో ఇతరులకు హెచ్ఐవీ ఇంజక్షన్ ఇస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ప్రేమించిన అమ్మాయి తననే పెళ్లి చేసుకుకేలా చేసేందుకు మనోహర్ అనే యువకుడు ఆమెకు హెచ్ఐవీ ఇంజక్షన్ ఇవ్వడం, ఆమె ఆత్మహత్య చేసుకోవడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.

“ సినిమాలు సమాజం మీద ప్రభావం చూపుతాయన్నది వాస్తవం. కానీ, కొన్ని సినిమాలు మంచిని ప్రచారం చేస్తే.. మరికొన్ని సినిమాలు సమాజానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తాయి. ఆయా సినిమాల్లో చూపించినట్లుగా సమాజంలోని వ్యక్తులు చెడు మార్గంలో వెళుతూ జీవితాలను నాశనం చేస్తున్నారు.

2లో

## జమిలి వద్దే వద్దు!




తేల్చి చెప్పనున్న కాంగ్రెస్

నియోజకవర్గాల పునర్విభజనను సైతం

బిజెపి రాజకీయ వ్యూహంగా హస్తం అనుమానం

అందుకే వ్యతిరేకించాలని నిర్ణయం

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

నేతల ఏకాభిప్రాయం.. తాజాగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు హాజరయ్యారు. ఈ రెండు అంశాలపై చర్చలు జరిపారు. నియోజకవర్గాల పునర్విభజనను గుడ్డిగా సమర్థించడానికి వీలులేదని తీర్మానించారు. జనాభా ఆధారంగా జరగాల్సిన నియోజకవర్గాల పెంపు వ్యవహారాన్ని జనాభాతో సంబంధం లేకుండా.. కేవలం బిజెపి తన రాజకీయ కోణంలోనే చూస్తోందని.. తద్వారా ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి బలం పెంచుకునేందుకు

కాంగ్రెస్ పార్టీ ఇరకాటంలో పడింది. బిజెపి దూకుడుకు ఎలా కళ్లెం వేయాలని ఆలోచన చేస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల నిర్వహణ, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలను తెరపైకి తెచ్చిన సంగతి తెలిసిందే. వాటికి సంబంధించిన బిల్లులను ఆమోదించేందుకు, చర్చించేందుకు ఈనెల 16 నుంచి మూడు రోజులపాటు పార్లమెంట్ ఉభయసభలు నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ఈ రెండు అంశాలపై ఎలా ముందుకు వెళ్లాలి అనే దానిపై కాంగ్రెస్ పార్టీ మల్లు గుల్లాలు పడుతోంది. ఎట్టి పరిస్థితుల్లో ఈ రెండు కీలక అంశాలను తేల్చేసేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. అయితే వీటిపై ఎలా స్పందించాలో తెలియక కాంగ్రెస్ పార్టీ తెగ మదన పడుతోంది.

## టార్గెట్ సీతక్క!

అంగన్వాడీల సెల్ఫోన్ల కొనుగోలులో భారీ అవినీతి

మంత్రి సీతక్క లక్ష్యంగా బీఆర్ఎస్ ఆరోపణలు

తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది అంటూ మంత్రి తిరిగి హెచ్చరికలు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :తెలంగాణ మంత్రి సీతక్క ప్రత్యర్థులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుతుందని హెచ్చరించారు.

3లో



## పెరగనున్న లిక్కర్ ధరలు!

### పెంచే యోచనలో తెలంగాణ సర్కార్

తెలంగాణలో మద్యం ధరల పెంపునకు రంగం సిద్ధమవుతోంది. త్వరలో మద్యం ధరలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెలాఖరు నాటికి ధరలపై ఒక నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పుడు ఉన్న ధరలపై 12 నుంచి 15% వరకు పెంచాలని కంపెనీలు ప్రతిపాదనలు పంపాయి. దానిపై కమిటీ ఒక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే బీర్ల ధరలను ప్రభుత్వం పెంచింది.

- ప్రతి రెండేళ్లకు ఒకసారి ధర పెంపు
- గత ఏడాదితో ముగిసిన గడువు
- అధ్యయనానికి ఒక కమిటీ ఏర్పాటు
- వచ్చే నెలలోనే పెంపు నిర్ణయం

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :

మళ్లీ ఇప్పుడు లిక్కర్ ధరలను పెంచాలని భావిస్తుంది. లిక్కర్ ధరలను పెంచే నిబంధన ప్రతి రెండేళ్లకు ఒకసారి ఉందని.. కానీ తెలంగాణలో పెంచి మూడేళ్లు అవుతోందని ప్రభుత్వం చెబుతోంది. తద్వారా ధరల పెంపు ఉంటుందని సంకేతాలు పంపింది.

మందుబాబులపై భారం..

2లో

## తెలంగాణ బిజెపిపై హై కమాండ్ గుస్సా!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ బిజెపి పై హై కమాండ్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలని భావిస్తోంది. అందుకు తగ్గ కార్యాచరణ మొదలుపెట్టింది.

2లో

ఐదు రాష్ట్రాల ఎన్నికల్ తర్వాత ప్రత్యేక ఫోకస్

విభేదాలకు చెక్

అవసరం అనుకుంటే నేతలపై చర్యలు



## చర్చలు విఫలం

### అమెరికా, ఇరాన్ మధ్య కుదరని ఒప్పందం

ఇస్లామాబాద్: ప్రపంచమంతా అత్యంత ఆశతో ఎదురు చూసిన అమెరికా, ఇరాన్ చర్చలు చివరికి



## తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్!

### పునరాలోచనలో కెసిఆర్, కేటీఆర్

భారత రాష్ట్ర సమితి పేరు మార్పుతో ఓటమి

తాజాగా కవిత పాత పార్టీ పునరుద్ధరణకు ప్రయత్నాలు

అందుకే పాత పార్టీ వైపు మొగ్గు చూపుతున్న గులాబీ పార్టీ నాయకత్వం

# తెలంగాణలో మళ్లీ టీఆర్ఎస్!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్ పార్టీ గుణపాఠం నేర్చుకుందా? వైఫల్యాలను గుర్తించిందా? వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తుందా? ఉద్యమ తెలంగాణ నాటి పరిస్థితులను మళ్లీ తేవాలని భావిస్తోందా? ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంటును మళ్లీ తెరపైకి తేనుందా?? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఈరోజు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీడియా సమావేశం అందుకు బలం చేకూరుస్తోంది. చాలా రకాల వైఫల్యాలను, పార్టీ బలోపేతం దిశగా తీసుకోవాల్సిన చర్యలను కేటీఆర్ వివరించే ప్రయత్నం చేశారు. అవే తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో సరికొత్త చర్చకు దారితీస్తున్నాయి.

**టిడిపిని విభేదించి టిఆర్ఎస్**

తెలుగుదేశం పార్టీని విభేదించి ప్రత్యేక రాష్ట్రం దిశగా అడుగులు వేశారు కేసీఆర్. ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. తెలంగాణలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఆకాంక్షించే వారిని ఆకర్షించగలిగారు. అలా ప్రత్యేక ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో సక్సెస్ అయ్యారు కెసిఆర్. 2001 నుంచి 2014 వరకు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ పార్టీగా తెలంగాణ రాష్ట్ర సమితిని తీర్చిదిద్దగలిగారు కేసీఆర్. ఈ క్రమంలో ఆయనకు అనేక రకాల ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకానొక దశలో తన పార్టీని కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసింది. కానీ అప్పటి పరిస్థితులు కెసిఆర్ పార్టీకి కలిసి వచ్చేలా చేశాయి. అలా 2014లో ప్రత్యేక రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్ను గుర్తించారు తెలంగాణ ప్రజలు. అందుకే రెండుసార్లు ఆ పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. ఎప్పుడైతే తన తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా తీర్చిదిద్దే క్రమంలో భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చారో అప్పటినుంచి కెసిఆర్ కు కష్టాలు మొదలయ్యాయి.



**జాతీయ రాజకీయాల కోసం భారత రాష్ట్ర సమితి..**

జాతీయ రాజకీయాలను శాసించాలని భావించారు కేసీఆర్. అందుకే తన తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చారు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపిని వ్యతిరేకించారు. అయితే ఆ మరుక్షణం తెలంగాణ సమాజం కూడా ఉద్యమ టిఆర్ఎస్ను మరిచిపోయింది. తెలంగాణ తెచ్చిన కెసిఆర్ పార్టీని మరిచిపోయింది. ఉద్యమ తెలంగాణ గా ఉన్నంతవరకు టిఆర్ఎస్ను తెలంగాణ ప్రజలు ఎంతగానో ఆదరించారు. ఎప్పుడైతే భారత రాష్ట్ర సమితితో జాతీయ రాజకీయాలను శాసించాలన్న కెసిఆర్ ఆలోచనను వ్యతిరేకించారు. అయితే తాజాగా తన తండ్రి పార్టీతో విభేదించిన కవిత టిఆర్ఎస్ ను పునరుద్ధరించాలని భావించినట్లు వార్తలు వచ్చాయి. కానీ ఆమె మాత్రం తెలంగాణ ప్రజా జాగృతి వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో కేటీఆర్ ఈరోజు మీడియా ముందుకు వచ్చి మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిని పునరుద్ధరిస్తామని సంకేతాలు ఇచ్చారు. ఈ విషయంలో కెసిఆర్ అనుమతి తీసుకుని అడుగులు వేస్తామని చెప్పారు. ఈ పరిస్థితులు చూస్తుంటే మాత్రం మరోసారి టిఆర్ఎస్ తెరపైకి రావడం ఖాయం అని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో...

# తెలంగాణ బిజెపిపై హై కమాండ్ గుస్సా!

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బిజెపి వ్యూహాలు రూపొందిస్తుంది. అంతర్గత కార్యాచరణతో క్షేత్రస్థాయిలో పట్టు పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. అయితే అంతకంటే ముందే పార్టీలో ఉన్న విభేదాలను పరిష్కరించేందుకు నడుము బిగించింది. పార్టీలో కొత్త, పాత అన్న అంశం సీనియర్ నేతల మధ్య విభేదాలకు కారణమవుతోంది. కొంతమంది పదవుల కోసం, అధికారం కోసం పార్టీ మారుతారు అంటూ ఓ మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియా వేదికగా చేసిన పోస్ట్ పార్టీలో అంతర్గత కలహాలకు కారణం అవుతోంది. సొంత పార్టీ నేతలపై ఇలాంటి పోస్టులు పెట్టడం ఏమిటనే ప్రశ్నా ఉత్పన్నమవుతోంది. మరోవైపు తనపై తప్పుడు ఆరోపణలు, ప్రచారం చేస్తున్నారని ఎంపీ బాహటంగానే వాపోయారు. ఈ పరిణామాల క్రమంలోనే బిజెపి హై కమాండ్ గట్టిగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది తెలంగాణపై..

**స్థానిక సంస్థల ఎన్నికలపై..**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లను సాధించింది కమలం. అక్కడకు పది నెలల తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా 8 ఎంపీ సీట్లను సాధించి సత్తా చాటుకుంది. కానీ ఆ ఊపు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపించలేదు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కొంతమంది సీనియర్ నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షుల వైఖరి పట్ల హై కమాండ్ సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీకి సమస్త గతంగా పట్టున్న చోట్ల కూడా పార్టీ ఫెయిల్ కావడంపై వారి కారణమన్న నివేదికలు హై కమాండ్ వద్ద ఉన్నాయి. వీటన్నింటిపై ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి హై కమాండ్ గట్టి చర్యలకే దిగనున్నట్లు సమాచారం.

**శాసనసభ సమావేశాలపై**

ఇటీవల అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. బిజెపి ఎమ్మెల్యేలు గట్టిగానే తమ వాయిస్ వినిపించారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బిజెపిని టార్గెట్ చేసిన సందర్భంలో వాటిని సమర్థంగా తిప్పి కొట్టడంలో కమలం ఎమ్మెల్యేలు ఫెయిలయ్యారన్న ఆరోపణలు వినిపించాయి. అదే సమయంలో రాష్ట్ర పర్యటనకు వచ్చిన పార్టీ జాతీయ నేత ఒక్కరూ చివరి నిమిషంలో తన సమావేశాలను రద్దు చేసుకున్నారు. తద్వారా తెలంగాణ బిజెపి పై హై కమాండ్ సీరియస్ గా ఉందని సంకేతాలు పంపారు. ప్రస్తుతం తెలంగాణ బిజెపికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య కొనసాగుతున్న అంతర్గత విభేదాలు పార్టీ పురోగతికి అడ్డంకిగా మారాయని కేంద్ర నాయకత్వానికి నివేదికలు అందాయి. అందుకే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణ పై బిజెపి హై కమాండ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టే అవకాశం ఉంది.

# జమిలి వద్దే వద్దు!

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం గా ఉందని సమావేశంలో నేతలు అభిప్రాయ పడ్డారు. అందుకే నియోజకవర్గాల పునర్విభజనపై అభ్యంతరాలు తెలపాలని నిర్ణయానికి వచ్చారు. ఇప్పుడున్న పార్లమెంట్ స్థానాలతో పాటు అసెంబ్లీ నియోజకవర్గాలు 50 శాతానికి పెరిగితే.. అది అంతిమంగా బిజెపికి లాభం చేకూర్చేది అవుతుందని నేతలు అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

**ఒకేసారి ఎన్నికలపై అనుమానం..**

జమిలి ఎన్నికలపై కూడా నేతలంతా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం. దాదాపు నాలుగు దశాబ్దాలుగా విడివిడిగా జరుగుతున్న ఎన్నికలను.. ఇప్పుడు జమిలి ఎన్నికలుగా మార్చడం వెనుక బిజెపి రాజకీయ వ్యూహాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు అనుమానిస్తున్నారు. అందుకే అన్ని ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలన్న జమిలి ప్రతిపాదనను సైతం వ్యతిరేకించాలని నిర్ణయించారు. ఎందుకంటే ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై కాంగ్రెస్ పార్టీ ఈసీ పై పోరాడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో జమిలి నిర్వహణకు ఒప్పుకుంటే బిజెపికి అది అడ్వాన్స్ గా మారే అవకాశం ఉంది. అయితే ఒకవేళ ఈ రెండు అంశాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిన బిజెపి వెనక్కి తగ్గే అవకాశం లేదు. అందుకే కూటమిలకు అతీతంగా మిగతా రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# పెరగనున్న లిక్కర్ ధరలు!




(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం పరిస్థితి చూస్తుంటే వేసవిలో మందుబాబులపై అదనపు భారం పడుతుందని తేలింది. పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులకు తోడు.. రాష్ట్రంలో మద్యం ధరల పెంపు గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పెంపు నిర్ణయాన్ని తీసుకుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి మద్యం ధరలను సమీక్షిస్తారు. చివరిగా 2023 మే నెలలో ధరలను పెంచినట్లు తెలంగాణ ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. నిబంధనల ప్రకారం గత ఏడాది వేసవిలోని సమీక్ష జరపాలి. మద్యం ధరలను పెంచాల్సి ఉంది. అందుకే మూడు సంవత్సరాలు అవుతున్న దృష్ట్యా మద్యం ధరల పెంపు అనివార్యంగా మారింది.

**యుద్ధం నేపథ్యంలో..**

పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా సహజ వాయువు సరఫరా వ్యవస్థ దెబ్బతింది. దీంతో మద్యం సీసాల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. సరఫరా వ్యవస్థలో అంతరాయాలు ఏర్పడ్డాయి. పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం సహజ వాయువు కొరత వల్ల గాజు సీసా తయారీ యూనిట్లో ఉత్పత్తిని తగ్గించుకున్నాయి. కొన్ని యూనిట్లు పూర్తిగా మూతపడ్డాయి. ఫలితంగా దేశంలోని ప్రధాన గాజు తయారీ కేంద్రాల్లో ఉత్పత్తి ఏకంగా 40 శాతం పడిపోయింది. ఫలితంగా ఖాళీ సీసాల ధరలు 20 శాతం వరకు పెరిగాయి. ఈ అదనపు భారాన్ని భరించలేకపోతున్నామని.. వెంటనే మద్యం ధరలు పెంచాలని డిక్షనరీ యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరాయి. అందుకే నాకు ప్రభుత్వం ముగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

**ప్రత్యేక కమిటీ ఏర్పాటు..**

ప్రభుత్వం ఓ రిటైర్డ్ జడ్జితో కూడిన జ్యుడీషియల్ కమిటీని నియమించింది. ఆ కమిటీ ధరల పెంపు అంశాన్ని లోతుగా పరిశీలిస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, మద్యం తయారీ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తుల నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ధరల పెంపు ఖాయంగానే కనిపిస్తోంది. అయితే ఈ పెంపును ఐదు స్లాబులుగా విభజించి అమలు చేసే అవకాశం ఉంది. అయితే అన్నింటికీ మించి బీర్ల ధరలు మరోసారి పెరగనుండడంతో వేసవిలో మందుబాబులపై భారం తప్పేలా లేదు.

# ప్రాణాలు తీస్తున్న సినిమా

(మొదటి పేజీ తరువాయి)

కొద్దిరోజుల క్రితం విడుదలై ఘన విజయం సాధించిన 'రాజు వెడ్స్ రాంబాయి' అనే పేరుతో వచ్చిన సినిమా ఈ రెండో కోవకే చెందుతుంది. ఈ సినిమాలో ఓ తండ్రి తన కూతురు ప్రేమించిన వాడిని పెళ్లి చేసుకోవడం ఇష్టంలేక.. హెచ్ఐవీ ఇంజక్షన్ ఇచ్చి ఆమె మరణానికి కారణమవుతాడు. అయితే ఆమె ఒంట్లో హెచ్ఐవీ ఉందని తెలిసినా.. ఆమెను ప్రేమించిన వ్యక్తి తననే పెళ్లి చేసుకంటాడు. ఇద్దరూ తనువు చాలిస్తారు. ఇదంతా సినిమాగా చూసి.. ప్రేక్షకులు ఉద్వేగానికి గురయ్యారు. ఆ సినిమాను రూపొందించిన యువ దర్శకుడిని గొప్పగా పొగిడారు. కానీ, ఇప్పుడు ఈ సినిమా కారణంగా అమాయకులు ప్రాణాంతక వ్యాధి బారిన పడే పరిస్థితి నెలకొంది.

**ప్రేమించిన వాడు మరొకరిని చేసుకున్నాడని..**

సినిమాలో చూపించినట్లుగానే హెచ్ఐవీ పాజిటివ్ గా తేలిన రక్తాన్ని ఇతరులకు ఎక్కిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఓ నర్సు.. మరో మహిళకు హెచ్ఐవీ ఇంజక్షన్ ఇచ్చిన విషయం తెలిసిందే. తాను ప్రేమించిన వ్యక్తి డాక్టర్ అయి .. తనను కాకుండా మరో మహిళను పెళ్లి చేసుకున్నాడని నర్సు కసి పెంచుకుంది. అయితే తన కసిని మాజీ ప్రియుడిపై కాకుండా అతని భార్యపై చూపించింది. స్కూటీపై వెళ్తున్న డాక్టర్ భార్యను మరో ఆటోతో ఢీకొట్టించింది. ఆ మహిళ కిందపడగానే నర్సు ఆటోలో నుంచి దిగి.. ఆమెను పైకి లేపుతూ సహాయం చేస్తున్నట్లుగా నటించి .. తన వెంట తెచ్చుకున్న హెచ్ఐవీ ఇంజక్షన్ను డాక్టర్ భార్యకు ఇచ్చింది. సదరు మహిళ కూడా డాక్టరే కావడంతో తనకు అసాధారణంగా ఏదో గుచ్చుకున్నట్లు గుర్తించి వెంటనేభర్తకు ఫోన్ చేసింది. వారు వెంటనే అప్రమత్తమై ఆమెను ఆస్పత్రికి తరలించి.. హెచ్ఐవీ వైరస్ ఆమె ఒంట్లో చేరకుండా కాపాడారు. గంటలోపే తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఆమెను రక్షించారు.

**తనను మాత్రమే పెళ్లి చేసుకోవాలని..**

హైదరాబాద్ లో చోటుచేసుకున్న తాజా ఘటనలో మనోహర్ అనే యువకుడు, తన మరదలిని ప్రేమించి ఆమెనే పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. అయితే మనోహర్ తల్లిదండ్రులిద్దరూ హెచ్ఐవీతో చనిపోవడంతో మనోహర్కు కూడా పాజిటివ్ గా తేలింది. దీంతో.. ప్రియురాలికి దూరంగా ఉండాల్సిన మనోహర్ ఆమెనే పెళ్లి చేసుకోవాలని పట్టుదల పెంచుకున్నాడు. ఆమెకు కూడా హెచ్ఐవీ పాజిటివ్ వస్తే.. ఆమె తప్పనిసరిగా తననే చేసుకుంటుందని భావించాడు. దీంతో తన ఒంట్లో నుంచి రక్తాన్ని తీసుకొచ్చి యువతికి ఇంజక్షన్ చేశాడు. ఆ తరువాత విషయం తెలిసి యువతికి రక్తపరీక్షలు చేయించగా.. నెగెటివ్ గా తేలింది. అయితే తనకు హెచ్ఐవీ ఇంజక్షన్ ఇచ్చినప్పటి నుంచి అందరూ ఆమెను ఒంటరిదాన్ని చేసేశారు. చివరికి భరించలేని వేదనతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. ఈ రెండు ఘటనలు మాత్రమే కాదు.. ఇలాంటివి ఇంకెన్ని జరుగుతున్నాయన్నది వెలుగులోకి రావడంలేదు. కానీ, చాలామంది పాలిట

## మంగల్ హాట్ పోలీసుస్టేషన్ పరిధిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

హైదరాబాద్: గోల్కొండ జోన్ లోని మంగళ్ హాట్ లో పోలీపులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. 200మంది పోలీసులతో ఉదయం 5గంటలనుండి నిర్వహించిన కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ జరిగింది. డ్రగ్స్ ,గంజాయి ,మరక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ మంగలహాట్ లోని అప్పర్ ధూల్ పేట్, టక్కర్ వాడి, లాల్ భవన్, జింగుర్ బస్తి తదితర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో పది బోమెస్టిక్ సిలిండర్లు, కమార్షియల్ సిలిండర్లు 7, చిన్న సిలిండర్లు 79, బెల్టు షాపులలో 41లిటర్స్ బీర్లు,విస్కీ 8లీటర్లు, 3ఆటలో 15, చిన్న సిలిండర్లు, ఎలాంటి ధ్రువీకరణ పత్రాల, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్రవాహనాలు 28 సీజ్ చేసారు.

## తిరుపతి జిల్లాలో ప్రైవేటు బస్సు ప్రమాదం

తిరుపతి: శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో ప్రైవేటు బస్సు ప్రమాదానికి గురయింది. ముప్పై మంది ప్రయాణికులతో బెంగళూరు నుండి తిరుపతికి చోప్రా స్లీపర్ బస్సు వస్తోంది. లారీని తప్పించ బోయి అవతలి వైపు రోడ్డు దూసుకెళ్లి బస్సు డివైడర్ ను ఢీకొంది. పూతలపట్టు -- నాయుడుపేట ప్రధాన రహదారిలోని నేంద్రగుంట సమీపంలో ఘటన జరిగింది.

# చర్చలు విఫలం

విఫలమయ్యాయి. పశ్చిమాసియాలో భీకర యుద్ధానికి ముగింపు పలికి శాంతి, సుస్థిరతకు బాటలు వేస్తాయని, శాశ్వత కాల్పుల విరమణకు బాటలు పరుస్తాయని, ఆ మేరకు ఇరు దేశాల నడుమ ఒప్పందం కుదురుతుందని ప్రపంచ దేశాలు పెట్టుకున్న ఆశలు వమ్మే అయ్యాయి. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సారథ్యంలోని బృందం, పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబఫ్ సారథ్యంలోని ఇరాన్ బృందం మధ్య జరిగిన శిఖరాగ్ర చర్చలు ఎటూ తేలకుండానే అర్ధాంతరంగా ముగిశాయి. ఏకధాటిగా 21 గంటలపాటు కొనసాగిన చర్చల్లో అమెరికా, ఇరాన్ ప్రతినిధి బృందాలు ఎవరి డిమాండ్లపై వారు మొండిపట్టు పట్టడంతో ఎలాంటి ఒప్పందమూ సాధ్యపడలేదు. దాంతో ఇరు బృందాలూ ఆదివారమే తమ తమ దేశాలకు వెనుదిరిగాయి. అమెరికా వెళ్లేముందు వాన్స్ ఇస్లామాబాద్లో మీడియాతో మాట్లాడారు. చర్చలు విఫలమయ్యాయని స్వయంగా ప్రకటించారు. "అణు కార్యక్రమాలకు స్వస్తి పలకబోనని ఇరాన్ మొండికేసింది. హోర్ముజ్పైనా అదే వైఖరి! చర్చల వైఫల్యానికి ఇవి రెండే ప్రధాన కారణాలు. ఇరాన్తో 21 గంటలపాటు చర్చలు జరిపాం. కొన్ని అంశాలపై లోతుగా మాట్లాడాం. చర్చలకు సంబంధించి ఇదొక్కటే మంచివార్త. కానీ ఉమ్మడి నిర్ణయానికి మాత్రం రాలేకపోయాం. ఇది అమెరికాకంటే ఇరాన్కే అతి పెద్ద దుర్వార్త. అణ్వాయుధం తయారు చేయబోమని ఒక్క నిర్దిష్టమైన, స్పష్టమైన హామీని మాత్రమే కోరాం. అధ్యక్షుడు ట్రంప్ కోరుతున్నది కూడా ఇదే. చర్చల ద్వారా మేం ఇదే సాధించాలనుకున్నాం. చర్చలకు మేం ముందుకు రావడానికి అసలు కారణమూ ఇదే. కానీ మా షరతులకు ఇరాన్ ఒప్పుకోలేదు. చర్చల సందర్భంగా ట్రంప్తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఆయన వైఖరిని ఇరాన్ బృందానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వచ్చాం" అని వాన్స్ చెప్పారు. తమ ప్రతిపాదనలను ఇరాన్ ఇకనైనా

# టార్గెట్ సీతక్క!



(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన సెల్ ఫోన్లలో అవినీతి జరిగిందంటూ వస్తున్న వార్తలను ఖండించారు. ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు. మేడారం పునర్నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను కూడా తిప్పికొట్టారు సీతక్క. తాజాగా ములుగులో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజకీయ ప్రత్యర్థులకు గట్టి హెచ్చరికలే పంపారు. ప్రస్తుతం సీతక్క కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

**సెల్ ఫోన్లతో పాటు మేడారం నిర్మాణాలపై**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలకు సెల్ ఫోన్లు అందించింది. ఒక్కో సెల్ ఫోన్ ను రూ.11,650కు కొనుగోలు చేసింది. అయితే విపక్షాలతో పాటు సోషల్ మీడియాలో ఒక్కో సెల్ఫోన్ రూ.14 వేలకు కొనుగోలు చేసినట్లు భారీ అవినీతి జరిగినట్లు మంత్రి సీతక్క పై ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేశారు. అందుకే ఈ ప్రచారంపై స్పందించారు సీతక్క. తాను ఎక్కడ అవినీతి చెయ్యలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఇటీవల మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అందుకు ముందస్తుగా మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం. అందులో కూడా భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలు, ప్రచారం జరిగింది. దీనిపై కూడా మంత్రి సీతక్క స్పందించారు. మేడారం పనుల్లో అవినీతికి తావు లేదని పేర్కొన్నారు. ఏవైనా ఆధారాలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. అవసరమైతే మేడారం అవినీతి ఆరోపణలపై సిబిఐ విచారణ చేయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

**మంత్రి సీతక్క ఘాటు స్పందన..**

ఇటీవల గులాబీ పార్టీ నేతలు మంత్రి సీతక్కను టార్గెట్ చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితురాలు కావడం ఇందుకు కారణం. ఆమెపై పెద్ద ఎత్తున ఆరోపణలు కూడా చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆమెపై పార్టీ మారాలన్న ఒత్తిడి ఉండేది. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆమెపై ప్రలోభాల పర్వం నడిచింది. ఆ విషయాన్ని గుర్తు చేసి మరి ఇప్పుడు సీతక్క గులాబీ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో తనను ఓడించేందుకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి.. తప్పుడు ప్రచారం చేశారని మండిపడుతున్నారు. ఇప్పుడు అవినీతి జరిగిందంటూ మరక అంటించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి వాటికి భయపడేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరోపణలు చేస్తే తగిన విధంగా బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.

**గులాబీ పార్టీ అవే ఆరోపణలు..**

మరోవైపు సీతక్క హెచ్చరించిన తర్వాత కూడా గులాబీ పార్టీ నుంచి అదే స్థాయిలో ఆరోపణలు ఆమెపై వస్తున్నాయి. బిఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై సంచలన ఆరోపణలు చేశారు. మంత్రి సీతక్కకు చెందిన మహిళా శిశు సంక్షేమ శాఖలో రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఫాషన్ అభియాన్ అనే కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు 38,130 స్మార్ట్ ఫోన్లు కొనుగోలు చేసేందుకు రూ.54.19 కోట్లుతో టెండర్లు పిలిచారని గుర్తు చేశారు. 64 జిబి మెమరీ కలిగిన సాంసంగ్ 4జి మోడల్ ఫోన్లను అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేయాలని నిర్ణయించాలని వెల్లడించారు. కానీ టెండర్ నోటిఫికేషన్లో మాత్రం 5జి ఫోన్లను చూపించినట్లు ఆయన ఆరోపణలు చేశారు. ఆ మోడల్ ఫోన్ ధరలు రూ.6000 మాత్రమేనని.. కానీ మొత్తం ఖర్చులతో కలిపి రూ.14,500 చెల్లించినట్లు టెండర్ లో పేర్కొన్నారని చెప్పుకొచ్చారు.. అయితే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో అంగన్వాడీ సెల్ ఫోన్ల కొనుగోలు వార్ నడుస్తోంది.

# మూగబోయిన స్వరం

(మొదటి పేజీ తరువాయి)

తన పాటతో కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్నారు ఆమె. ఆమె మరణం మాత్రం భారత చిత్ర పరిశ్రమకు తీరని లోటు.

**సంగీత కుటుంబం నుంచి వచ్చి..**

భారతదేశం గర్వించదగ్గ మంగేష్కర్ వంశంలో జన్మించారు ఆశాభోంస్లే. 1933లో సంగీత కుటుంబంగా పేరుగాంచిన మంగేష్కర్ వంశంలో పుట్టిన ఆమె తన 9వ ఏట నుంచి గాయనిగా కెరీర్ ప్రారంభించారు. తన సోదరి, దివంగత లతా మంగేష్కర్ తో కలిసి భారతీయ సినీ సంగీతాన్ని ఆమె ఏలారు. 1943లో తన మొదటి పాటను పాడారు. ఇప్పటివరకు దాదాపు 12 వేలకు పైగా పాటలతో గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డును సొంతం చేసుకున్నారు. ఆమె పాట ప్రయాణం కేవలం ఒక తరానికి మాత్రమే పరిమితం కాలేదు. 1950లో నాటి క్లాసికల్ మెలోడీ ల నుంచి 70లో నాటి వెస్ట్రన్ పాప్, క్యాబరే పాటల వరకు.. ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా ఉమ్రావు జాన్ చిత్రంలో గజల్స్ ఆమెలోని మరో కోణాన్ని ఆవిష్కరించాయి. ఏడుసార్లు ఫిలింఫేర్ అవార్డులు, రెండుసార్లు జాతీయ పురస్కారాలు అందుకున్నారు ఆమె. భారత ప్రభుత్వం పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డులతో గౌరవించింది.

**ఎన్నో కష్టాలను అధిగమించి..**



ప్రముఖ సంగీత కుటుంబం నుంచి వచ్చిన ఆమె జీవితం మాత్రం పూల పాన్పు కాదు. తన 16వ ఏటా కుటుంబ సభ్యులను ఎదిరించి గణపత్రావు బోంస్లేను వివాహం చేసుకున్నారు ఆమె. అటు తరువాత ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్డి బర్మన్ తో సాగిన ఆమె సంగీత ప్రపంచం ఒక అద్భుత ఘట్టం. అటువంటి గాయని అకాల మరణాన్ని సినీ సంగీత ప్రియులు తట్టుకోలేకపోతున్నారు. ఆమె గళం మూగబోయినా.. ఆమె పాడిన వేలాది పాటలు తరతరాల వరకు సంగీత ప్రియుల హృదయాల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి. రేపు ముంబైలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి. ఆమె మృతి పట్ల సినీ రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## హత్య కేసులో ఐదుగురు నిందితులు అరెస్టు

**వికారాబాద్:** వికారాబాద్ జిల్లా దోమ మండలం బడేంపల్లిలో గురువారం సాయంత్రం జరిగిన కావలి లాలయ్య హత్య కేసులో పోలీసులు 5 మంది నిందితులను రిమాండుకు తరలించారు. అక్రమ సంబంధం కారణంగానే ఈ దారుణ హత్య జరిగినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాసులు అధికారికంగా ధ్రువీకరించారు. ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నీరటి భాస్కర్, అంజిలయ్య, శ్రీనివాస్, నరేష్ మరియు పద్మమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ...మృతుడు కావలి లాలయ్యకు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళతో అక్రమ సంబంధం ఉందని... దీనిపై సదరు మహిళా కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ లాలయ్య వినకపోవడంతో కక్ష పెంచుకున్నారని డీఎస్పీ తెలిపారు. గురువారం మధ్యాహ్నం లాలయ్య మహిళతో కలిసి బడేంపల్లి శివారులోని దండెమ్ చెరువు కాలువ వద్ద ఉండగా చూసిన నిందితులు... ఒక్కసారిగా వారిపై విరుచుకుపడి కర్రలు, రాళ్లతో లాలయ్యను విచక్షణా రహితంగా కొట్టి చంపేశారని స్పష్టం చేశారు. అంతటితో ఆగకుండా మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టేందుకు ప్రయత్నించగా.. లాలయ్య కుమారులు అక్కడికి చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. డయల్ 100 కాల్ ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు.ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి హత్యకు వాడిన మూడు కట్టెలను స్వాధీనం చేసుకున్నామని..నిందితులను రిమాండ్కు తరలించామన్నారు.ఘటనకు కారణమైన అసలు సూత్రధారి సుజాత సంఘటన జరిగినప్పటికీ నుండి ఇప్పటివరకు కనిపించడం లేదు. సుజాత ఆచూకీ కోసం వెదుకుతున్నామని డీఎస్పీ తెలిపారు.

## బోటు బోల్తా పడి 10 మంది భక్తులు దుర్మరణం

లక్నో: బోటు బోల్తాపడి పదిమంది భక్తులు దుర్మరణం పాలయ్యారు. ఉత్తరప్రదేశ్లోని బృందావనాన్ని సందర్శించేందుకు.. లుథియానా నుంచి 30 మంది పర్యాటకులు వెళ్లారు. యమునా నదిలో రెండు బోట్లలో ప్రయాణం చేస్తుండగా బలంగా వీచిన గాలులకు ఒక బోటు ఊగిపోయింది. ఈ క్రమంలోనే అది పాంటూన్ వంతెనను ఢీకొనడంతో బోల్తా పడింది. పర్యాటకులు నదిలో పడి గల్లంతైయారు. ఈ ఘటనలో పది మంది చనిపోగా, మరో ఐదుగురు గల్లంతు అయ్యారు. వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## వైద్యం వికటించి మహిళ మృతి

**వికారాబాద్:** జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు లత అనే మహిళ, వికారాబాద్ పట్టణంలోని బెన్నెట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు.బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, లతను సోమవారం రోజు ఆసుపత్రికి తీసుకువచ్చి గర్భసంచి (ఛ్వతీబం) సంబంధిత సమస్యలతో శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం పేషెంట్పరిస్థితి బాగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. అయితే, ఈరోజు ఉదయం నుంచి లత ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కొద్దిసేపటికే ఆమెమృతి చెందడం కలకలం రేపింది. ఇక మరోవైపు, కుటుంబ సభ్యులు చెబుతున్న ప్రకారం---లతకు మద్యం (కల్లు) తాగే అలవాటు ఉందని చెప్పగా, వైద్యులు "పేషెంట్కు కల్లు తాగేది ఉండే తాగలేకపోవడంవల్లే పరిస్థితి విషమించింది" .

# తెలంగాణలో కేకే కలవరం!

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ఇంటర్ ఫలితాలను కె. కేశవరావు ప్రకటించడం ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్. ప్రస్తుతం ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు. గులాబీ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యత్వాన్ని వదులుకొని పార్టీలో చేరినందుకు ఇచ్చిన పదవి అది. కానీ ఆయన విద్యాశాఖకు ప్రత్యేకమైన సలహాదారు కాదు. అయినా ఆయనకు ఇంటర్ ఫలితాలు విడుదల చేసే ఛాన్స్ ఇవ్వడం వెనుక కారణం ఏమిటన్న దానిపై జోరుగా చర్చ సాగుతోంది.

**సీఎం వద్దే విద్యాశాఖ..**

ప్రస్తుతం తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేరు. ఆ శాఖ ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉంది. కానీ సీఎం రేవంత్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. కానీ కేకేను ముందు ఉంచి ఆయన సీనియారిటీని గౌరవించడమే ప్రధాన కారణమని తెలుస్తోంది. రాజ్యసభ సభ్యత్వాన్ని వదులుకొని పార్టీలోకి వచ్చిన ఆయనకు ప్రజా వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుగా కీలక హోదా ఇచ్చారు. విద్యారంగంలో వస్తున్న సంస్కరణలు, ఇటీవల విద్యా కమిషన్ నివేదికపై వస్తున్న విమర్శలకు కేకే ద్వారా వివరణ ఇప్పించడం ద్వారా ఆయన అనుభవాన్ని ప్రభుత్వం వాడుకుంటుందని చర్చ మాత్రం నడుస్తోంది. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నేత జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. గులాబీ పార్టీలో చేరబోతున్న ఆయనకు పూర్వం కేకే చేపట్టిన సెక్రటరీ జనరల్ పదవి ఇవ్వనున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే అదే కేకేకు ఇప్పుడు రేవంత్ కీలక గౌరవం కట్టబెట్టి జీవన్ రెడ్డికి గట్టి సంకేతాలు పంపించినట్లు అయింది.

**విశ్వాసపాత్రుడనే సంకేతాలు**

ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్లో విద్యాశాఖకు మంత్రి లేరు. ఆ లోటును భర్తీ చేసే క్రమంలో, విశ్వాస పాత్రుడైన సీనియర్ నేతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాలనలో ఆయన పాత్రను ప్రభుత్వం నొక్కి చెబుతోంది. కేవలం రాజకీయ పునరావాసం కోసమే పదవి ఇవ్వలేదని.. కీలకమైన అధికారిక కార్యక్రమాల్లోనూ ఆయన భాగస్వామ్యం ఉంటుందని చాటి చెప్పడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం గా కనిపిస్తోంది. కేకే కూడా ఇటీవల ఉపాధ్యాయుల జీతాలు, విద్యా కమిషన్ నివేదికపై క్రియాశీలకంగా స్పందిస్తుండడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. అయితే ఇంటర్ ఫలితాలను కేకే విడుదల చేయడంపై సోషల్ మీడియాలో భిన్న ప్రచారం నడుస్తోంది. సీఎం రేవంత్ స్వయంగా విడుదల చేసి ఉంటే విద్యార్థులకు మరింత భరోసా ఉండేది.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో ప్రయాణికుల ఆందోళన

**హైదరాబాద్ద:** శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ప్రయాణికులు అందోళనకు దిగారు. శంషాబాద్ నుండి కోల్కత్త వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానంలో బోర్డింగ్ అయిపోయింది. తరువాత తర్వాత ప్రయాణికులను టెక్నికల్ ప్రాబ్లమ్ అని అధికారులు దించి వేసారు. ఈ నేపథ్యంలో ఎయిర్ వేస్ అధికారులు ప్రయాణికులకు మధ్య వాగ్వాదం జరిగింది.

## అశ్రమ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థి అనుమానాస్పద మృతి

కొమురంభీం ఆసిఫాబాద్: జైనూరు మండలంలోని ఆశ్రమ పాఠశాలలో, నార్నూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన దుర్వా అన్వేష్(10) అనే నాలుగవ తరగతి విద్యార్థి అనుమాస్పద మృతి చెందాడు.టీచర్ల నిర్లక్ష్యం వల్లే తమ కొడుకు చనిపోయాడని, ఘటన సమయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. పిల్లల మధ్య ఘర్షణ జరిగిందా లేక భవనం పైనుండి పడిపోయాడా అనే కోణంలో పోలీసులదర్యాప్తు చేస్తున్నారు.

## నందికొట్కూరు టీడీపీలో అంతర్గత విభేదాలు

నందికొట్కూరు: నందికొట్కూరు టీడీపీ వర్గ విభేదాలు బయటపడ్డాయి. ఎమ్మెల్యే సమక్షంలోనే మాజీ కౌన్సిలర్లు నడిరోడ్డుపై ఒకరినొకరు దూషించుకున్నారు. నా వార్డులో జరిగే కార్యక్రమాలకు నాకు చెప్పడం లేదని ఎమ్మెల్యే జయసూర్యను మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ అడిగారు. నీకు ఏందిరా చెప్పేది.. అంటూ మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్ పై మరో మాజీ కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే జయసూర్యసమక్షంలో నువ్వేశీత అంటే నువ్వేశీత అంటూ ఒకరిని ఒకరు దూషించుకున్నారు. ఎవరి ఏమి చెప్పలేక ఎమ్మెల్యే జయసూర్య అక్కడి నుండి వెళ్లిపోయారు.

### జిల్లాలో విస్తృతమైన కార్డన్ ఢ సెర్చ్

**చిత్తూరు:** ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు మరియు అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతమైన కార్డన్ ఢ సెర్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు చేపట్టారు.



# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

4 సోమవారం 13-4-2026


ఒక ఆవు దూడను పెట్టగానే, కొన్ని నిమిషాల్లోనే ఆ చిన్న జీవి తన తడబడే కాళ్ళపై నిలబడటానికి ప్రయత్నిస్తుంది. పడిపోతూ, లేస్తూ చివరకు తన తల్లి పొదుగును వెతుక్కుంటూ వెళ్లి పాలు త్రాగడం ప్రారంభిస్తుంది. ఎవరూ నేర్పని ఈ పాఠం, ఏ శిక్షణ లేని ఈ ప్రయాణం వెనుక కొన్ని కోట్ల ఏళ్ల పరిణామ క్రమం దాగి ఉంది. ఈ సాధారణ దృశ్యం వెనుక ఉన్న విజ్ఞాన శాస్త్రం, జీవ ప్రోగ్రామింగ్ మరియు ప్రకృతి వైచిత్రిని లోతుగా విశ్లేషిస్తే మనకు ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి.



# జీవన విస్మయం: దూడ అడుగుల వెనుక దాగి ఉన్న ప్రకృతి రహస్యం

మనం ఏదైనా పని చేయాలంటే నేర్చుకోవాలి. కానీ పశువులకు, పక్షులకు కొన్ని పనులు పుట్టుకతోనే వస్తాయి. దీనినే సహజ ప్రవృత్తి లేదా ఇన్‌స్టింక్ట్ (×అర్‌అఅష్) అంటారు. ఇది కేవలం ఒక అలవాటు కాదు, ఇది ఆ జీవి ఐచీూలో నిక్షిప్తమై ఉన్న ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్ వంటిది. హైదరాబాద్ పశువైద్య విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వర రావు ఈ అంశాన్ని వివరిస్తూ, దూడలో ఉండే ఈ సామర్థ్యం అనేది మెదడులో ముందుగానే రూపొందించబడిన నాడీ మార్గాల (చీవబత్ఖుశ్రీ ృష్ఠ్రఖుఎం) ద్వారా సాధ్యమవుతుంది. ఇది అభ్యాసం ద్వారా వచ్చే నైపుణ్యం కాదు, కానీ పరిణామ ప్రక్రియ ద్వారా జన్యు సంబంధంగా పొందుపరచబడిన జ్ఞానం, అని పేర్కొన్నారు. అంటే, ఒక దూడ పుట్టకముందే దాని మెదడులో 'ఆకలి వేస్తే పొదుగు దగ్గరకు వెళ్లాలి' అనే సంకేతం నిక్షిప్తమై ఉంటుంది. చీకటిగా ఉన్నా, వెలుతురు ఉన్నా దూడ కచ్చితంగా పొదుగును ఎలా గుర్తిస్తుంది? దీని వెనుక నాలుగు ప్రధాన ఇంద్రియాల అద్భుతమైన సమన్వయం ఉంది, తల్లి శరీరం నుండి వెలువడే ప్రత్యేకమైన 'ఫెరోమోన్లు' (Pheromones) దూడను ఆకర్షిస్తాయి. ముఖ్యంగా పొదుగు ప్రాంతం నుండి వచ్చే వాసన దూడకు ఒక దిక్సూచిలా పనిచేస్తుంది. దూడ తన ముక్కు మరియు నోటితో తల్లి పొట్టను తడుముతూ ముందుకు సాగుతుంది. పొదుగు వద్ద ఉండే వెచ్చదనం మరియు మృదువైన చర్మం దానికి అది సరైన చోటు అని సంకేతాన్ని ఇస్తాయి. పుట్టిన వెంటనే చూపు అంత స్పష్టంగా లేకపోయినా, తల్లి శరీరం యొక్క నలుపు తెలుపు లేదా రంగుల వ్యత్యాసాన్ని, కదలికలను దూడ గుర్తించగలదు. మొదటి చుక్క పాలు నోట్లోకి వెళ్లగానే, అందులోని తీపి మరియు పోషకాలు దూడ మెదడులో 'రివార్డ్ సెంటర్'ను ఉత్తేజపరుస్తాయి. దీనివల్ల అది మరింత ఉత్సాహంగా పాలు త్రాగడానికి ప్రయత్నిస్తుంది. ప్రకృతిలో »Survival of the Fittestµ (బలవంతుడిదే మనుగడ) అనే సూత్రం పనిచేస్తుంది. లక్షలాది సంవత్సరాల క్రితం, పుట్టిన వెంటనే నిలబడలేని దూడలు వేటాడే జంతువులకు (పులులు, సింహాలు) సులభంగా చిక్కిపోయేవి. ఏ దూడలైతే వేగంగా నిలబడి, పాలు తాగి శక్తిని పుంజుకున్నాయో, అవి మాత్రమే బతికాయి. హిమాలయ వన్యప్రాణుల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ కుమార్ వివరిస్తూ, అడవిలో మొదటి రెండు గంటలు అత్యంత క్లిష్టమైనవి. త్వరగా పాలు త్రాగి తల్లితో పాటు కదలగలిగే జీవులు మాత్రమే మనుగడ సాగించగలవు. ఈ 'నేచురల్ సెలెక్షన్' ప్రక్రియ వల్లే నేడు మనకు కనిపిస్తున్న పెంపుడు పశువులలో కూడా ఈ వేగవంతమైన ప్రతిస్పందన కనిపిస్తుంది, అని వివరించారు.

దూడ ప్రయత్నానికి తల్లి ఆవు తోడ్పాటు ఎంతో అవసరం. ఆవు తన దూడను గట్టిగా నాకడం మనం చూస్తుంటాం. దీని వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నాయి. నాకడం వల్ల దూడ ముక్కు, నోటిలోని శ్లేష్మం తొలగిపోయి శ్వాస సులభమవుతుంది. తల్లి నాలుకతో చేసే మర్దన వల్ల దూడ శరీరంలో రక్త ప్రసరణ వేగవంతమై, కండరాలకు శక్తి వస్తుంది. పెంపుడు జంతువుల పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ సరస్వతీదేవి తెలిపిన ప్రకారం, తల్లి నాకడం వల్ల దూడ నాడీ వ్యవస్థ ఉద్దీపన చెందుతుంది. ఇది దూడలో ఆకలి సంకేతాలను పెంచుతుంది. దూడ మొదటిసారి త్రాగే పాలను 'కొలస్ట్రమ్' లేదా 'చీము పాలు/ముర్రు పాలు' అంటారు. ఇది కేవలం ఆహారం కాదు, ఇది ఒక సహజ సిద్ధమైన టీకా (Vacciఅవ). దూడ పుట్టినప్పుడు దానిలో రోగనిరోధక శక్తి ఉండదు. కొలస్ట్రమ్‌లో ఉండే 'ఇమ్యునోగ్లోబ్యులిన్' (Immunoglobulinµo) అనే యాంటీబాడీలు దూడ రక్తంలోకి చేరి వ్యాధుల నుండి రక్షిస్తాయి. పుట్టిన 12 నుండి 24 గంటల లోపు మాత్రమే దూడ పేగులు ఈ యాంటీబాడీలను గ్రహించగలవు. అందుకే దూడ త్వరగా పాలు త్రాగడం దాని ప్రాణ రక్షణకు అత్యంత కీలకం. ప్రతి జీవికీ ఈ సహజ ప్రవృత్తి వేర్వేరుగా ఉంటుంది. పుట్టిన గంటలోనే గుర్రపు పిల్లలు పరిగెత్తగలవు. కుందేళ్లు ఇవి కళ్లు తెరవకుండా, చాలా బలహీనంగా పుడతాయి. తల్లి గూటిలోకి వచ్చినప్పుడు మాత్రమే పాలు తాగుతాయి. మానవ శిశువులలో 'రూటింగ్ రిఫ్లెక్స్' (=శీశీఅఅస్త్ర =వటశ్రీవఙ) ఉంటుంది. శిశువు బుగ్గను తాకితే చనుబాలు కోసం ఆ వైపు తల తిప్పుతుంది. అయితే, మానవ మేధస్సు పరిణతి చెందడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి, మన శిశువులు స్వయంగా ఆహారం వెతుక్కోవడానికి కొన్ని నెలల సమయం పడుతుంది. నేటి కాలంలో డైరీ ఫామ్ నడిపే రైతులు ఈ విజ్ఞానాన్ని అర్థం చేసుకోవడం చాలా అవసరం. దూడ పుట్టిన 2 గంటల్లో నిలబడకపోతే దానికి ఏదో సమస్య ఉందని గుర్తించాలి. తల్లి పాలు ఇవ్వడానికి నిరాకరిస్తే, కృత్రిమంగానైనా ముర్రు పాలు తాగించాలి. మెదడులోని 'హైపోథాలమస్' భాగం ఈ పాలు త్రాగే ప్రక్రియను నియంత్రిస్తుంది కాబట్టి, దూడ మెదడుకు గాయం కాకుండా చూసుకోవాలి. ఒక చిన్న దూడ పాలు త్రాగే దృశ్యం వెనుక జన్యు శాస్త్రం, నాడీ శాస్త్రం, పరిణామ జీవశాస్త్రం వంటి ఎన్నో శాస్త్రాలు దాగి ఉన్నాయి. ఇది ప్రకృతి చేసిన ఒక అద్భుత రచన. ఐచీూ లో రాయబడిన ఈ 'డిజిటల్ కోడ్' తరతరాలుగా జీవరాశిని కాపాడుకుంటూ వస్తోంది. ప్రకృతి యొక్క ఈ మేధస్సును చూసినప్పుడు, ప్రతి జీవి పుట్టుక ఒక అద్భుతమని మనకు అర్థమవుతుంది. రైతులు, శాస్త్రవేత్తలు మరియు సామాన్యులు కూడా ఈ ప్రకృతి సంకేతాలను గౌరవించినప్పుడే, పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. దూడ వేసే మొదటి అడుగు – అది కేవలం ఒక జీవి ప్రయాణం కాదు, అది భూమిపై జీవం యొక్క విజయయాత్ర.




డా .సూర్యదేవర రామకృష్ణ

9490754169





## ఇంటర్ ఫలితాలలో తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం- గర్ల్స్ వన్ ప్రభంజనం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఆదివారం విడుదలైన 2025–2026 విద్యా సంవత్సర ఇంటర్మీడియట్ ఫలితాలలో ఖమ్మం రాపర్తి నగర్ నందు గల తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల ఖమ్మం గర్ల్స్–1 విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో ఉత్తమమైన ఫలితాలను సాధించారు. ఎంపీసీ గ్రూపు నందు1000 మార్కులకు గాను షేక్ సన్నీ ఫర్జీన్ ఫిర్దోజ్ 985 మార్కులతో బైపీసీలో కుసుమ 974 గ్రీష్మ 973 మార్కులతో ప్రథమ సంవత్సరం ఎంపీసీ నందు 470 కు రూప,రఫీక 466 మార్కులు సాధించారు. బైపీసీ నందు 440 మార్కుల గాను అఫ్రోజ్ సన 435,వర్షిత 424 ,కీర్తి ,ఆఫ్రిన్ 423 మార్కులతో స్టేట్ ర్యాంకులతో పాటుగా రెండవ సంవత్సరంలో 27 మంది విద్యార్థినులు 900 పైగా మార్కులతో మొదటి సంవత్సరంలో 43 మంది విద్యార్థినులు 400 పైగా మార్కులతో విజయ కేతనం ఎగురవేశారని కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గురుకుల విద్యాసంస్థలలో చదువుతున్న తమ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ఖమ్మం ఆర్ఎల్సి ఎం జే అరుణ కుమారి కళాశాల ప్రిన్సిపల్ చుండు అఖిల అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది అభినందించారు.

## మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మాల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ (వీజుఔా)రాష్ట్ర కార్యదర్శులు పాత రాము,అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కమిటీనీ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా భూంపల్లి సంగమేశ్వర్, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్,ప్రధాన కార్యదర్శిగా దొనకంటి పాండురంగం,కోశాధికారిగ పడిగే రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు రవీందర్,కార్యదర్శి:నాంపల్లి,సహాయ కార్యదర్శి లక్ష్మి నారాయణ,కోర్డినేటర్ సంజీవ్ కల్చరల్ సెక్రటరీ:కౌడి రవీందర్ సలహాదారులు:బొంద రాజకుమార్,పెరుమాండ్ల రాము లను ఎన్నుకున్నారు. అనంతరం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.....పూలే,అంబేద్కర్ కాన్షీరాం ఆశయాలను ప్రతి ఇంటికి చేర్చాలని,పే బ్యాక్ లో సొసైటీ లో భాగంగా ప్రతి ఉద్యోగి మ్యూజ్ లో భాగస్వాములు కావాలి అని,సాంస్కృతిక నిర్మాణంలో పాల్గొని మాలల ఐక్యతకు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుబాసి నరేందర్,సాయి మౌర్య,సాయి గౌతం,నాంపల్లి ఏసు రత్నం,రాజకుమార్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో నార్సింగిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు సత్తాచాటరు





**గండిపేట(క్రైం మిర్రర్):** నార్సింగిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో జి.రోహిణి(992/1000), ఎస్.శ్రీజికా(994/1000), బైపీసీలో కె.చందనశ్రీ(991/1000), టి.వర్షిణి(991/1000), కె.నేహ(991/1000) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఎంపీసీలో వంద శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 98.6 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.






## ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2023–24 బ్యాచ్ విద్యార్థులు ఇంటర్ రెండవ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించిన ఎస్.భార్గవి(995/1000), కుష్వంత్(979/1000), చక్రిక(945/1000), జ్యోత్స్న(965/1000), పూజసింగ్(947/1000), శిరీష(930/1000) మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్, గ్రామ పెద్దలు మహిపాల్‌రెడ్డి, గంగాధర్, ఉపాధ్యాయులు అనిత, రజిని, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మరియు స్టేట్ టాపర్ గా తెల్లం రేఖా నందిని

**1000 కి గాను 991 సాధించిన తెల్లం రేఖ**

**అభినందనలు తెలిపిన కళాశాల డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్**

**తల్లిదండ్రుల శ్రమకు ప్రతీకగా నిలిచిన వైనం**



**భద్రాచలం క్రైమ్ మిర్రర్ :** మార్చి2026 ఇంటర్మీడియట్ ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శ్రీ సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల కీర్తిని దశా దిశల చాటిన విద్యార్థినీ విద్యార్థులకు పలువురు అభినందనలు తెలిపారు జిల్లా మరియు స్టేట్ టాపర్ నిలవడం గర్వకారణంగా ఉందని తల్లిదండ్రులు తెల్లం కళావతి రమణయ్యలు తెలిపారు. రేఖ నందిని సాధించిన 991 మార్కులు రాష్ట్రస్థాయిలో సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన తెల్లం రేఖానందిని శ్రమ పట్టుదల మాకు ఎంతో ఆనందాన్ని అందించిందని తల్లిదండ్రులు పేర్కొన్నారు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.




శంషాబాద్ రూరల్ డివిజన్లకు బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మడపతి పరమేశ్వరి ని నియమిస్తూ నియాక పత్రం అందజేస్తున్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ విఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

**(రంగారెడ్డి జిల్లా శంషాబాద్ -118ఁ కొత్వల్ గూడ 19)**

## ఘనంగా కొత్తూర్ నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

**గండిపేట(క్రైం మిర్రర్):** శ్రీశ్రీశ్రీ గురుబమ్మ సతీష్‌నాయక్ గురుస్వామి ఆశీస్సులతో కొత్తూర్ నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. అదే విధంగా నాగరాజు స్వామి విగ్రహ ప్రతిష్టా కేరళ నుంచి వచ్చిన తంత్రికు పూజారులచే పూజా కార్యక్రమాలు జరగాయి. ఏప్రిల్ 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు జరుగతున్నాయని గిరేష్‌నాయర్ గురుస్వామి తెలిపారు. ఈ పూజల్లో కొత్తూరు అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్తాపూర్ శ్రీమేధా జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 2025--26 ఇంటర్మీడియట్ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభకనబరిచి, రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తాచాటారు. ఈ ఏడాది మొత్తం 32 రాష్ట్రస్థాయి ర్యాంకులను(టాప్ 10)లో కైవసం చేసుకున్నట్లు కళాశాల చైర్మన్ వి.ఎన్.అయ్యన్న బాబు తెలిపారు. సీనియర్ ఇంటర్మీడియట్‌లో జె.అక్షయ(993/1000), ఎన్.ఇమ్మాన్యుయేల్ స్టెయిన్స్(988/1000), అదిబా(986/1000), జూనియర్ ఎంపీసీలో సాయి కౌశిక్(466/470), హర్షిత్(466/470), రాజ్‌శ్రీ (465/470), జూనియర్ బైపీసీలో వినిల్ సర్వేష్ పి(436/440), ఎండి ఫహద్ అలీ(432/440), జూనియర్ సీఈసీలో ఆర్.షణ్ముఖ్(492/500), జూనియర్ ఎంఈసీలో హరిణి(487/500)లు సాధించినట్లు తెలిపారు. ఈ అసాధరణ ఫలితాలు తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కఠోర శ్రమకు నిదర్శనమని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ అద్భుతమైన ఫలితాలను సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన టీచింగ్, నాన్--టీచింగ్ సిబ్బందిని అభినందించారు. డైరెక్టర్ రమేష్‌యాదవ్ మాట్లాడుతూ టాపర్లందరినీ ఘనంగా సన్మానించి వవారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలనా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం





## తప్పిన ప్రాణాపాయం

## భారీగా ఎగసిపడ్డ మంటలు



**గండిపేట్, (క్రైంమిర్రర్) :** శివరాంపల్లిలో భారీ అగ్ని ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. వివిధ శుభకార్యాలలో డెకరేషన్ ఉపయోగించే సామాగ్రి భద్రపరిచిన గోడౌన్ లో ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. సుమారు రెండు గంటల పాటు మంటలు ఆకాశాన్ని తాకెలా ఎగిసిపడటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ కోట్లల్లో ఆస్తి సంభవించినట్లు తెలుస్తుంది. ఈ గోడౌన్ లో ఎగిసి పడిన మంటలు పక్కనే ఉన్న ఓ ఇంటికి ఇంటిలోకి తకాయి. డెకరేషన్కు ఉపయోగించే సామాగ్రి పూర్తిగా కెమికల్ పూత ఉండటంతో దట్టమైన పొగలతో మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంతో విద్యుత్ శాఖ అధికారులు శివరాంపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపి వేశారు. ఈ గోదాంకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు కూడా లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మంటలకు పక్కింట్లో ఉన్న స్థానికులు ఇళ్లను ఖాళీ చేసి బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక శాఖతోపాటు హైడ్రా సిబ్బంది కూడా మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అయినా మంటలు అదుపులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## బచ్చోడు గ్రామంలో చలివేంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ నందిపాటి మల్లికార్జున్ ప్రారంభించారు ఎండల తీవ్రత దృష్ట్యా, ప్రజలు తాగునీటి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని గ్రామ ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అనరు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పల్లె మల్లయ్య చింతల కృష్ణ, గొర్రెపాటి సైదులు పల్లె వెంకన్న ఉపేందర్ కిరణ్ అఖిల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డులకు ఎంపికైన నాగార్జున విద్యార్థులు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** ఇన్స్పైర్ ఐఐటి ఒలంపియాడ్ స్టేట్ ఎక్సెలెన్స్ అవార్డులకు మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై ఆదివారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో మంత్రి కొండ సురేఖ వరంగల్ వెస్ట్ జోన్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రశంసా పత్రం అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అవార్డులు ప్రశంస పత్రం రావడం ఆనందంగా ఉందని తెలిపారు భవిష్యత్తులో ఇంకా ఉత్తమ అవార్డులు పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ సందర్భంగా అవార్డులు పొందిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు..



# తండ్రి లేని లోటు... తల్లి కష్టం... విజయంగా మారిన సిరి చదువు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 12: నల్లగొండ జిల్లా :** నిడమనూరు మండల కేంద్రానికి చెందిన నాగోజు సిరి ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి అందరి ప్రశంసలు అందుకుంటోంది. తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో కుటుంబ బాధ్యతలన్నీ తల్లిపై పడినా, ఆమె కష్టం, సిరి పట్టుదల కలిసి ఈ విజయాన్ని సాధించాయి.సిరి తండ్రి నాగోజు రామలింగ చారి చిన్నతనంలోనే మరణించగా, తల్లి కుటుంబాన్ని పోషిస్తూ కుమార్తె చదువును కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఆమె తల్లి త్రిపురారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం విభాగంలో ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని నిలబెట్టారు.సిరి తన ప్రాథమిక విద్యను మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పూర్తి చేసి ఎస్సెస్సీలో 10/10 జీపీఏ సాధించింది. అనంతరం మిర్యాలగూడలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాలలో బైపీసీ విభాగంలో ఇంటర్మీడియట్ చదువుతోంది. మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించిన ఆమె, తాజాగా విడుదలైన రెండవ సంవత్సరం ఫలితాల్లో మొత్తం 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించి ప్రతిభను చాటింది.ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితులు ఎదురైనా కృషి, పట్టుదలతో ముందుకు సాగిన తన కుమార్తె విజయంపై సిరి తల్లి ఆనందం వ్యక్తం చేశారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయాలు సాధించవచ్చని సిరి నిరూపించిందని స్థానికులు అభినందిస్తున్నారు.తండ్రి లేని లోటును తల్లి కష్టం, సిరి పట్టుదల కలిసి విజయంగా మార్చిన ఈ కథ స్థానికంగా స్ఫూర్తిదాయకంగా మారింది.

# పేకాట స్థవరంపై పోలీసులు మెరుపు దాడి,ఏడుగురి పట్టివేత



## జూదం జీవితాలను చిన్నభిన్నం చేస్తుంది

## అసంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం

## కామారెడ్డి జిల్లాలో అక్రమ పేకాట స్థావరాలపై నిఘా కొనసాగుతుంది,చట్టపరమైన చర్యలు తప్పవు

## కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ న్యూస్ :** కామారెడ్డి జిల్లా రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇసన్నపల్లిలో గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారం మేరకు,ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్దనుండి రూ.7710 నగదుతో పాటు,ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని,నిందితులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని,ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రాజేంద్ర స్పష్టం చేశారు.జూదం అనేది కేవలం ఒక వ్యాసన్న మాత్రమే కాదు,అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే ఆర్థిక మహమ్మారీ అని,క్షణికానందం కోసం జూదానికి బానిసలైతే అది అప్పుల ఊబిలోకి నెడుతూ,చివరికి ఆత్మహత్యల వంటి దారుణ పరిమాణాలకు దారితీస్తుందని ఎస్పీ అన్నారు.ఇటువంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండి,బాధ్యతాయుత పౌరులుగా తమ బలమైన భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు.కామారెడ్డి జిల్లాలో ఎక్కడైనా ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ప్రజలు నిర్భయంగా ముందుకు వచ్చి సమాచారం అందించాలని,అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వడానికి సంబంధిత పోలీస్ స్టేషన్ కు,లేదా డయల్ 100 కాల్ చేయవచ్చని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 సోమవారం 13-4-2026



# ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ గురుకుల బాలికల విజయకేతనం

**చౌటుప్పల్,ఏప్రిల్ 12,క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ ఆదివారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల,కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని ప్రిన్సిపాలల్ టీ.విజిత తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే వైష్ణవి 992/1000, బైపీసీ విభాగంలో జి రేణుశ్రీ 992/1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎం అద్విత 468/470, ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో బి జెస్సిక 437/440 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ టీ విజిత,పాఠశాల కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన తోర్పునూరు నేహశ్రీ



**చౌటుప్పల్, ఏప్రిల్ 12, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తోర్పునూరి నేహశ్రీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి సత్తా చాటింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో చదివిన నేహశ్రీ 470 మార్కులకు గాను 466 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి సత్తా చాటింది . నిరుపేద కుటుంబానికి చెందిన నేహశ్రీ పాఠశాల విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివింది. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన నేహశ్రీని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి

### చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,ఏప్రిల్ 12, క్రైమ్ మిర్రర్:** యువత, నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డుకు చెందిన చింతకింది గణేష్ శ్రీ లక్ష్మీ గణపతి ఎంటర్ప్రైజెస్ రైస్ డిపో ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతులమీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ...యువకులు ఉద్యోగాల కోసం నిరీక్షిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలన్నారు. ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి జీవనోపాధి కల్పించిన వారవుతారన్నారు. అనంతరం షాపు యాజమాన్యం అతిథులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పిల్లల మరి మధుసూదన్, షాది ఖానా చైర్మన్ ఎండి కరీం, ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తోర్పునూరి నరసింహ గౌడ్, ఎజాస్ పాషా, వెంకటేష్, సాయి, సంతోష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## మేరా యువ భారత్ కార్యక్రమానికి తార కళాశాల విద్యార్థుల ఎంపిక



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 12:** హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో ఈనెల 12, 13 తేదీలలో నిర్వహించనున్న "మేరా యువ భారత్" కార్యక్రమానికి తారా కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం యువతను పరిపాలనలో భాగస్వాములను చేయడం లక్ష్యంగా "బడ్జెట్ క్వెస్ట్" కార్యక్రమాన్ని నిర్వహించగా, దేశవ్యాప్తంగా 12 లక్షలకు పైగా యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కొద్ది మందిని మాత్రమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆన్లైన్ సంభాషణకు ఎంపిక చేసినట్లు ఆమె వివరించారు. ఈ ఎంపికలో భాగంగా తారా కళాశాలకు చెందిన సాధన్ సదాఫ్ బి.ఏ. ప్రథమ సంవత్సరం, తనుజ్ గౌడ్ బి.కాం ద్వితీయ సంవత్సరం, అఖిల బి.కాం ప్రథమ సంవత్సరం ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 17 ప్రాంతాల్లో నిర్వహించబడుతున్న ఈ కార్యక్రమం తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్ సమీపంలోని కన్హా శాంతి వనంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 12వ తేదీ సాయంత్రం మాక్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం, 13వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఆన్లైన్ ద్వారా ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం ఈ విద్యార్థులకు లభించిందని పేర్కొన్నారు.ప్రధానమంత్రితో సంభాషించే ఈ అపూర్వ అవకాశం తమ కళాశాల విద్యార్థులకు లభించడం గర్వకారణమని డాక్టర్ ప్రవీణ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం




క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ తొలి అమరుడు పోరాట యోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో కేర్చిపల్లి సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ వెంకటేశం, కురుమ సంఘం నాయకులు,యువత, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కొత్తూర్ నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

### శ్రీశ్రీశ్రీ గురుబమ్మ సతీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో పూజా కార్యక్రమాలు

### నాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట -- కేరళ తంత్రిక పూజారులచే విశేష పూజలు

### ఏప్రిల్ 11 నుంచి 13 వరకు బ్రహ్మోత్సవాలు -- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు



**రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 12:** కొత్తూర్ నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ గురుబమ్మ సతీష్ నాయర్ గురుస్వామి ఆశీస్సులతో ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా నాగరాజ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. కేరళ నుంచి వచ్చిన తంత్రిక పూజారులచే ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి.ఏప్రిల్ 11 నుంచి 13 వరకు ఈ బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయని గురుస్వామి గిరీష్ నాయర్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో కొత్తూర్ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బాల్ రెడ్డి, శ్రీకాంత్, దర్శన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

### లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరిక

### అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.



## జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**చౌటుప్పల్,ఏప్రిల్ 12, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ ఆదివారం ప్రభుత్వం విడుదల చేసిన ఒకేషనల్ కోర్స్ ఫలితాల్లో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జేబీఎం ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య తెలిపారు. ప్రథమ సంవత్సరం విభాగంలో ఎం పి హెచ్ డబ్ల్యు -1 లో వంగూరి కావ్య 485/500, ఎండి బుష్రా బేగం 482/500, ఎం ఎల్ టి -1 లో బొల్లోజు ప్రసన్నలక్ష్మి 483/500,ఈ టి -1 లో పబ్బు యశ్వంత్ 394/500, ద్వితీయ సంవత్సర విభాగంలో ఎం ఎల్ టి -2 లో బోయిని దీక్షిత 984/1000, ఎండి సన్వీర్ 941/1000, ఈ టి విభాగంలో కత్తుల విగ్నేష్ 916/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఇంతటి అద్భుత విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ గంగాపురం జంగయ్య, కరస్పాండెంట్ నిర్మల, అధ్యాపకులు రంజిత్ కుమార్, సనాసుల్తానా,అంజయ్య,మాధవి,కృష్ణవేణి, యువరాజు లు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పెళ్లింట తీవ్ర విషాదం

### రోడ్డు ప్రమాదంలో పెళ్లి కొడుకు తండ్రి మృతి

కామారెడ్డి:పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కుమారుడి తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. రెండ్రోజుల్లో కొడుకు పెళ్లి ఉందనగా.. సరుకుల కోసం వెళ్లిన తండ్రి దుర్గయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అయ్యపల్లి గ్రామం వద్ద అతడి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188




# పుట్టపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా రెండవ వార్షికోత్సవ దినోత్సవం

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలలోని పుట్టపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాల రెండవ వార్షికోత్సవ దినోత్సవం ఆదివారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ బోయిని అంజిలయ్య మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవుజా నాయక్ హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో ఇలాంటి ప్రోగ్రాములు చేయడం చాలా అరుదుగా అని,విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు తో ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల నృత్య నాట్యాలు ఆలకించి చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర బహుదూర్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల ఉపాధ్యాయులు ఎం శ్రీశైలం, బి వెంకటయ్య, సతీష్ కుమార్, వెంకటేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జిల్లా లక్ష్మి, ఉప సర్పంచ్ లాల్ బహుదూర్ శాస్త్రి , వార్డు మెంబర్ జె విష్ణువర్ధన్ , మాజీ ఎంపిటిసి చిల్ల వెంకన్న, డాక్టర్ గోపాల్ , జే కృష్ణయ్య రిటైర్డ్ఆర్మీ,, బెత్తి నరేందర్ ఆర్ ఐ, చిల్ల కృష్ణయ్య రిటైర్డ్ఆర్మీ, డాక్టర్ ఆంజనేయులు, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి సంగారమోని శ్రీనివాసులు,వేకానంద సంఘం అధ్యక్షులు బోయిని కేశవులు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,కారొబర్ రాములు, గ్రామ పెద్దలు యువకులు నాయకులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .

# ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ కళాశాల హాస్టల్ విద్యార్థుల ప్రతిభ



**చౌటుప్పల్, ఏప్రిల్ 12, క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 12వ తేదీ ఆదివారం ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యనభ్య సిస్తూ ఆదర్శ పాఠశాల, కళాశాలకు అనుబంధముగా ఉన్న బాలికల వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీలు ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్స రంలో ప్రతి సంవత్సరం లాగనే ఈ విద్యా సంవత్సరం కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు హాస్టల్ వార్డెన్ డి. మల్లిక తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎన్ స్పందన 458,ఏ సంజన 450, కే సాత్విక 415 మార్కులు . బైపీసీ విభాగంలో ఎన్ అఖిల 424, ఎన్ చందన 422, కే శ్రీజ 417, ఈ మానస 415 మార్కులు. సీఈసీ భాగంలో సిహెచ్ ప్రణవి 441 మార్కులు, ఎం ఈ సి విభాగంలో ఏ కీర్తన 408 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎంపీసీ విభాగంలో జే అనురాధ 937, వి మాధురి 906 మార్కులు. బైపీసీ విభాగంలో కే హర్షిత 964, కె హిమబిందు 962, ఓ మనస్విని 956, కే దీపిక 956, పి అశ్విని 955, కే హరిక 903 మార్కులు. సీఈసీ విభాగంలో ఏ రోహిణి 785, ఏ రవళి 756 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. 80% ఉత్తమ ఫలితాలు సాధించిన హాస్టల్ విద్యార్థులందరికీ హాస్టల్ వార్డెన్ డి.మల్లిక అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజా ప్రభుత్వంతోనే సొంతింటి కల సాకారం



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ఇల్లు లేని ఆడబిడ్డ సొంతింటి కల ప్రజా ప్రభుత్వంతోనే సాకారం అవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు.మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి గుమ్మడి సోమయ్య జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజానీకానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.మంత్రి సీతక్క సహకారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ గృహాల మంజూరు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తూ అకినేపల్లి మల్లారం వంటి వెనుకబడిన గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని రెండో విడతలో అర్హులైన వారికి మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి సీతక్క అకినేపల్లి మల్లారం గ్రామానికి రూ, 30లక్షలతో ఆరు సిమెంటు రోడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు చెట్టుపల్లి సభిత రాణి, రవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి కాంగ్రెస్ నాయకులు అయ్యోరీ యానయ్య ధూళిపాల బాలకృష్ణ కటుకూరి శేషయ్య లక్కీ వెంకన్న గంగినేని శేషగిరి తూడి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు




**విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్-మాతేశ్వరి**

**సంస్థాన్ నారాయణపూరశీ,ఏప్రిల్ 12క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాలలో నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ సంవత్సరంలో 79 శాతం,ద్వితీయ సంవత్సరంలో 84 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో యం డి. అసద్ 977 మార్కులు సాధించి యం పి సి గ్రూపులో టాపర్ గా నిలిచాడు. యం.దీక్షిత 972 మార్కులు సాధించి బై పి సి గ్రూపులో టాపర్ గా నిలిచింది.మొదటి సంవత్సరం లో బి.అంజలి 467 మార్కులు సాధించి యం పి సి గ్రూపులో టాపర్ గా నిలిచింది. జి.రక్షిత 431 మార్కులతో బై పి సి గ్రూపులో అత్యధిక



మార్కులు సాధించింది.మొదటి సంవత్సరం 117 మంది పరీక్షలు రాయగా 92 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 113 మంది పరీక్షలు రాసి 95 మంది ఉత్తీర్ణత సాధించారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి,ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు : దబ్బటి శేఖర్



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో యాదాద్రి భువనగిరి విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన వారు మానసికంగా కుంగిపోయి అనారోగ్య పాలు కాకుండా మళ్లీ సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి కావున ఆ పరీక్షల్లో బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకుల విద్యార్థిని




**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన సల్వాది భవ్య ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటింది. కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో బైపిసి ద్వితీయ సంవత్సరం చదివిన భవ్య శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు గాను 966 మార్కులు సాధించింది. దీంతో గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్స్, భవ్య ను అభినందించారు.

# శేఖర్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకుంటుంది

**బిప్రభుత్వం నుండి రెండు లక్షల ఆర్థిక సహాయం అందిస్తాం**

**బిచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, ఏప్రిల్ 12(క్రైమ్ మిర్రర్):** చొప్పదండి సీనియర్ పాత్రికేయులు సంబోజి శేఖర్ మృతి చెందడం చాలా బాధాకరం, వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం శేఖర్ సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శేఖర్ కుటుంబాన్ని దగ్గరికి తీసుకొని కాంగ్రెస్ పార్టీ మీ వెన్నంటే ఉంటుందంటూ భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ తరపున మా ప్రజాప్రతినిధులు, నాయకులంతా కలిసి వారిని ఆదుకోవడానికి ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా చేయూతనందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శేఖర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితబిశ్రీనివాస్, వాయిస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస బిగంగయ్య కౌన్సిలర్లు కొట్టే అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూషబిశ్యాంసుందర్, ఓలు గోత్తుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరిబితిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన బీసీ నాయకులు

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర బీసీ లెక్చరర్ అసోసియేషన్ అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి పలువురు బీసీ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి యాదగిరి,బీసీ సంఘం ఉపాధ్యక్షులు నీలకంటి సంతోష్,జుక్కల్ నియోజకవర్గ అధ్యక్షుడు చాకలి అశోక్ రాజ్,బీసీ సంఘం సభ్యులు నవీన్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 ఆదివారం 13-4-2026



# చదువుతోపాటు విద్యార్థులకు క్రీడల్లోనూ రాణించాలి

### పీఎం సంసద్ ఖేల్ మహొస్తవ్ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంఛార్జి ముచర్ల జనార్ధన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఊర్కొండ):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని క్రీడల వల్ల ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడిన వారు ఉన్నారని ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ మహబూబ్నగర్ పార్లమెంటు ఇంచార్జ్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊరుకొండ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చివరి రోజులో భాగంగా క్రికెట్ ఫైనల్ మ్యాచ్ మాధారం, ఉర్కొండ గ్రామాలు తలపడగా మాధరం గ్రామం ఫైనల్ లో ఉర్కొండ గ్రామంపై విజయం సాధించింది. క్రికెట్ పోటిలల్లో గెలిచిన ఉర్కొండ గ్రామానికి ద్వితీయ బహుమతి, మాదారం గ్రామానికి మొదటి బహుమతి, వాలిబాల్ పోటిలల్లో గెలిచిన ఉర్కొండ పేట గ్రామానికీ ప్రథమ బహుమతి, మాదారం గ్రామానికి ద్వితియ బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలలో ఆటలపై నైపుణ్యం ఉన్నటువంటి క్రిడాకారులను గుర్తించి వారిని దేశం తరుపున ఆడే విధంగా తిర్చిదిద్దడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్ని, ఈ పోటిల్లో యువత పాల్గోని పార్లమెంట్ స్థాయిలో ప్రతిభను చాటాలని అన్నారు. క్రీడలపరంగా క్రీడాకారులకు వెన్నంటు ఉండి ఉర్కొండ మండలాన్ని క్రీడా మండలంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, ఉరుకొండ సర్పంచ్ మంజుల, బీజేపీ మాజీ అధ్యక్షులు ఆంజనేయులు, మాదారం సర్పంచ్ మల్లేష్, బీజేపీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కరాటే కిరణ్ నాయక్, సందీప్ కుమార్, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై ఏవీ పురంలో సీపీఐ ఇంటింటి కార్యక్రమం...ప్రజా సమస్యలపై గళమెత్తిన నాయకులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్):** కూకట్ పల్లి మండలం పరిధిలోని ఏవీ పురంలో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి శ్రీ కృష్ణ పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవీ పురంలో నివసిస్తున్న ప్రజలకు గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలు కొందరికి మాత్రమే అందాయని, నేటికీ అనేక మందికి పట్టాలు అందలేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా, నీటి బిల్లులు అధికంగా వస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటి బిల్లులను తగ్గించాలని, వేసవిలో నిరుపేదల ప్రజలకు తాగునీటి సరఫరా నీటి బిల్లు కట్టలేని పరిస్థితిలో తగ్గించే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల వల్ల రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె. మనోచారి, శ్రీ రాములు, ఉమాదేవితో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన శ్రీ వాగ్దేవి కళాశాల విద్యార్థులు

### ఇంటర్ ఫలితాలలో శ్రీ వాగ్దేవి కళాశాల ప్రభంజనం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): ** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్‌లో ఉన్న శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి మార్కుల సునామీ సృష్టించారని కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప తెలిపారు. సీనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ గ్రూప్‌కు చెందిన ఎం కార్తీక్ 1000లో 990 మార్కులు, బైపీసీ గ్రూప్‌లో బి ప్రణతి 1000లో 988 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూప్‌కు చెందిన ఎం ధరణి 470లో 468 మార్కులు సాధించగా, ఈ మేఘన, ఎన్ కృపాలి, హెచ్ రిషిక, ఎన్ అంకిత, కె మానస, ఏ చరణ్ లు ఒక్కొక్కరు 470లో 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. జి అక్షయ, వి సిరి చందన 466 మార్కులతో రాష్ట్రంలో మూడవ స్థానం, బి ఆలిని, మునవర్ సుల్తాని 465 మార్కులతో నాల్గవ స్థానం సాధించారు. అదనంగా 30 మంది విద్యార్థులు 460కి పైగా మార్కులు సాధించారు. బైపీసీ గ్రూప్‌లో ఎన్ అశ్విత 440లో 437 మార్కులతో రాష్ట్రంలో రెండో స్థానం సాధించగా, పి సాయి హర్ష 434 మార్కులతో నాల్గవ స్థానం పొందారు. అలాగే 6 మంది విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు. ఎంఈసీ గ్రూప్‌లో పి రవన్న ప్రవళి 500లో 480 మార్కులు సాధించగా, సీఈసీ గ్రూప్‌లో వి ప్రశాంతి 500లో 483 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు రవికుమార్, నరసింహారెడ్డి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. అలాగే ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకల

### శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ మహోత్సవానికి బాలానగర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు కేంసారం రూపా నాగరాజు ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన దేవాలయ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తిని, సత్సంకల్పాలను పెంపొందిస్తాయి. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, శ్రీశైలం, మల్లేష్, ప్రదీప్ రెడ్డి, మధు తదితరులు, మహిళా మోర్చా కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కెపిహెచ్బిలో కొత్త రుచుల విందు..ఘనంగా ప్రారంభమైన "ఎస్ఎస్ 4 ఏఎం బిర్యానీ, రెస్టారెంట్

### ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్






**కూకట్ పల్లి, ఏప్రిల్ 12 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్--1లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎస్ఎస్ 4 ఏఎం బిర్యానీ అండ్ రెస్టారెంట్" ఆదివారం వేడుకల నడుమ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కే. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బండి రమేష్ "వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా సేవలు అందిస్తేనే వ్యాపారం విజయవంతమవుతుందని, కస్టమర్ సంతృప్తి ఏ వ్యాపారానికి ప్రాణం" అని పేర్కొన్నారు. అదేవిధంగా, నూతనంగా వ్యాపారం ప్రారంభించిన నిర్వాహకులను అభినందిస్తూ, వారు మంచి పేరును సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, అరవింద్ రెడ్డి, రంగమోహన్, సుజాత, నారాయణ తదితరులు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలిపారు.

# శంకర్ పల్లి లోని చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల అద్భుత ఘనవిజయం

### ఇంటర్ ఫలితాల్లో శంకర్పల్లి చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### చైతన్య కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి


శ్రీ దివ్య బైపీసీ సంవత్సరం 988/1000


శ్రీ దివ్య బైపీసీ సంవత్సరం 988/1000


అనిత సి. ఈ సి. రెండవ సంవత్సరం 985/100


నరేష్ ఎమ్ పి.సి. రెండవ సంవత్సరం 992/100


డి. ఇందు ఎంపీసీ మొదటి సంవత్సరం 459/470

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో శంకర్పల్లిలోని చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ విజయకేతనాన్ని ఎగురవేశారు. ద్వితీయ మరియు ప్రథమ సంవత్సర ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల కీర్తిని చాటిచెప్పారు. ద్వితీయ సంవత్సర రెండవ సంవత్సరం ఫలితాలు

ద్వితీయ సంవత్సరంలో ఎమ్ పి. సి .విభాగంలో సి ఎచ్ నరేష్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు.

**ఎమ్ పి సి.**
దియా తబస్సుమ్ (954).

**బైపిసి**
శ్రీదివ్య (988), తనిషా (983).

**సి.ఈ సి.,** పి. అనిత (985), చంచల్ (979), రాధిక (972). ఎమ్ ఇ సి. కె. మధుప్రియ (969). ప్రథమ **సంవత్సర .ఫలితాలు:**

ప్రథమ సంవత్సరంలో కూడా విద్యార్థులు అత్యున్నత మార్కులతో మెరిశారు.

**ఎమ్ పి.సి.**
డి. ఇందు (459), లిఖిత తన్వీర్ (457), భానుప్రసాద్ (457).

**బైపిసి**
సిహెచ్. సింధు (425), మౌనిక (424).

**సి. ఈ సి.**
నాజియా (475), మహేశ్వరి (474).

**ఎమ్ ఈ సి.** విగ్నేష్ (444), సుచిత్ర (443).


సి హెచ్ సింధు బైపిసి మొదటి సంవత్సరం 425/440


నాజియా సిఇసి మొదటి సంవత్సరం 475/500


విగ్నేష్ ఎంఈసి మొదటి సంవత్సరం 445/500

విద్యార్థుల అద్భుత ప్రతిభపై కళాశాల యాజమాన్యం ప్రిన్సిపల్ యాదగిరి రెడ్డి కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు. క్రమశిక్షణతో కూడిన బోధన, విద్యార్థుల కష్టమే ఈ విజయానికి కారణమని వారు పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులను కళాశాల వారు ప్రత్యేకంగా అభినందించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.